


# దాచుట

**మూలవాక్యము:- యిర్మీయా 36:26** లేఖికుడైన బారూకును ప్రవక్తయైన యిర్మీయాను పట్టుకొనవలెనని రాజ వంశస్థుడగు యెరహ్మెయేలునకును అజ్రీయేలు కుమారుడైన శెరాయాకును అబ్దెయేలు కుమారుడైన షెలెమ్యాకును రాజు ఆజ్ఞాపించెను గాని యెహోవా వారిని దాచెను.

దేవుని ప్రవక్తలలో యిర్మీయా ప్రవక్తకు ఒక ప్రత్యేకత ఉంది. దేవుని మాటలను, హెచ్చరికలను పెందలకడ లేచి ప్రజలకు కన్నీటితో విలపిస్తూ తెలియజేసే వాడు యిర్మీయా ప్రవక్త. అనేక సందర్భాలలో ఈ ప్రవక్త మాటలు ప్రజలకు గాని తన తోటి ప్రవక్తలకు గానీ, యాజకులకు గానీ, రాజులకు గానీ, రుచించేవి కాదు. గనుక ఒక సందర్భములో రాజు కోపపడి ప్రవక్తయైన యిర్మీయాను, లేఖకుడైన బారూకును పట్టి బంధించుటకు సిద్ధపడినప్పుడు స్వయముగా - సాక్షాత్తు యెహోవా దేవుడే వారిని దాచిపెట్టినాడు. దేవుడు పనినిఎవరైతే నమ్మకముగా, రోషముగా చేస్తారో ఆపద సమయాలలో దేవుడు వారిని దాచిపెడతారని మనము అర్థము చేసుకోవాలి.

**దేవుడు తన భక్తులను ఎక్కడ ఎప్పుడు ఎలా ఎవరి ద్వారా దాచిపెట్టాడో వాక్యములో గమనిద్దాం:-**

1. **రెక్కల నీడ క్రింద దాచుట:- కీర్తన 17:9** ఒకడు తన కనుపాపను కాపాడుకొనునట్లు నన్ను కాపాడుము. నన్ను లయపరచగోరు దుష్టులను పోగొట్టి కాపాడుము. నన్ను చుట్టుకొను నా ప్రాణ శత్రువుల చేత చిక్కకుండను నీ రెక్కల నీడ క్రింద నన్ను దాచుము.
2. **పర్ణశాలలో దాచుట:- కీర్తన 27:5** ఆపత్కాలమున ఆయన తన పర్ణశాలలో నన్ను దాచును. తన గుడారపు మాటున నన్ను దాచును. ఆశ్రయదుర్గము మీద ఆయన నన్ను ఎక్కించును.
3. **చేతి నీడలో దాచుట:- యెష 49:2** నా నోరు వాడిగల ఖడ్గముగా ఆయన చేసియున్నాడు. తన చేతి నీడలో నన్ను దాచియున్నాడు.నన్ను మెరుగు పెట్టిన అంబుగా చేసి తన అంబుల పొదిలో మూసి పెట్టియున్నాడు.
4. **జీవము దేవుని యందు దాచబడుట:- కొలస్సీ 3:3** ఏలయనగా మీరు మృతి పొందితిరి, మీ జీవము క్రీస్తుతో కూడ దేవుని యందు దాచబడియున్నది.
5. **కుట్ర నుండి దాచుట:- కీర్తన 64:2** కీడు చేయు వారి కుట్ర నుండి దుష్టక్రియలు చేయు వారి అల్లరి నుండి నన్ను దాచుము.

**6. రాహాబు దాచుట:- యెహోషువా 2:3,4** అతడు నీ యొద్దకు వచ్చి నీ యింట చేరిన ఆ మనుష్యులను వెలుపలికి తీసికొని రమ్ము; వారు ఈ దేశమంతటిని వేగు చూచుటకై వచ్చిరని చెప్పుటకు రాహాబు నొద్దకు మనుష్యులను పంపగా ఆ స్త్రీ ఆ యిద్దరు మనుష్యులను తోడుకొని వారిని దాచిపెట్టి మనుష్యులు నా యొద్దకు వచ్చిన మాట నిజమే...

**హెబ్రీ 11:31** విశ్వాసమును బట్టి రాహాబను వేశ్య వేగుల వారిని సమాధానముగా చేర్చుకొనినందున అవిధేయులతో పాటు నశింపకపోయెను.

**7.ప్రవక్తలను దాచిన ఓబద్యా:- 1రాజులు 18:2-4** అహాబును దర్శించుటకై ఏలీయా వెళ్లిపోయెను. షోమ్రోనులో ఘోరమైన క్షామము కలిగియుండగా అహాబు తన గృహ నిర్వాహకుడగు ఓబద్యాను పిలిపించెను. ఈ ఓబద్యా యెహోవా యందు బహు భయభక్తులు గల వాడై యెజెబెలు యెహోవా ప్రవక్తలను నిర్మూలము చేయుచుండగా గుహలో ఏబదేసి మందిగా నూరుగురిని దాచి అన్నపానములిచ్చి వారిని పోషించెను.

❖ **మనమేమి దాచుకోకూడదు:-**

**1. దోషము దాచుట:- యోబు 31:33** ఆదాము చేసినట్లు నా దోషములను దాచి పెట్టుకొని

**2. కపటము దాచుట:- సామె 26:24** పగవాడు పెదవులతో మాయలు చేసి అంతరంగములో కపటము దాచుకొనును.

**3. ద్వేషము దాచుట:- సామె 26:26** వాడు తన ద్వేషమును కపట వేషము చేత దాచుకొనును. సమాజములో వాని చెడుతనము బయలుపరచబడును.

❖ **మనమేమి దాచాలి:- నమ్మకమైన స్వభావము గల వాడు సంగతి దాచును:- సామె 11:13** కొండెగాడై తిరుగులాడు వాడు పరుల గుట్టు బయట పెట్టును. నమ్మకమైన స్వభావము గల వాడు సంగతి దాచును.

**ముగింపు:-**

❖ **ఉగ్రత దినమున దాచబడుట:- జెఫ 2:3** దేశములో సాత్వికులై ఆయన న్యాయవిధుల ననుసరించు సమస్త దానులారా, యెహోవాను వెదకుడి; మీరు వెదకి వినయము గల వారై నీతిని అనుసరించిన యెడల ఒక వేళ ఆయన ఉగ్రత దినమున మీరు దాచబడుదురు.

లోకమంతటి మీదికి ఉగ్రత దినము రాబోతుందని వాక్యము హెచ్చరిస్తున్నది. ఆ ఉగ్రత దినము నుండి మనము తప్పింపబడి, దాచబడాలంటే, సాత్వికులై, న్యాయవిధుల ననుసరించి దీనులమై,వినయము గలవారమైదేవున్ని వెదకాలి అలా చేయటం ద్వారా ఉగ్రత నుండి తప్పింపబడి తదనంతరము దేవుని రాజ్యమును స్వతంత్రించుకోగలము.

అట్టి కృప ఆత్మ దేవుడు మనకందరికి అనుగ్రహించును గాక. ఆమేన్..